# కర్నూలు | నంద్యాల వార్త

16 సెప్టెంబర్ 2025 మంగళవారం పేజీలు 4


## పిజిఆర్ వ్ అర్జీలను నాణ్యతతో.. పరిష్కరించాలి

**నంద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి**

జుప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలను అధికారులు నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని రెవెన్యూ డివిజనల్అధికారి రామునాయక్ అధికారులకు సూచించారు సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, డిఆర్డిఏ పిడి, తదితరులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారవేదికకు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్లో ఎక్కువగా భూ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తహశీల్లార్లు,సిబ్బంది వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అర్జీలు బియాండన ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని ఆన్లైన్లోనమోదు చేసి అర్జీదారునికి రసీదు ఇవ్వాలన్నారు. ఇలా చేయడం వల్ల ప్రతి అర్జీదారునికి తప్పక న్యాయం జరుగుతుందని తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా బనగానపల్లె మండలం పసుపుల గ్రామానికి చెందిన పి.మద్దులేటి భూమిని ఆన్లైన్ చేయాలని అర్జీ అందజేశారు. నంద్యాల మండలం కానాల గ్రామానికిచెందిన ఎస్.చిన్నగుండయ్య సర్వేనెంబరు అనుభవంలో ఉన్న భూమిని ఆన్లైన్ చేయాలని విన్నవించారు. జూపాడుబంగ్లా మండలం జూటూరు గ్రామానికి చెందిన స్వర్ణలత తనపేరున ఉన్న భూమికి రస్తా చూపాలని వినతిపత్రం అందజేశారు.



## గడువులోపు అర్జీలను పరిష్కరించాలి

**: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**

అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు... సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ నిర్లక్ష్యం ఖరీదు.. పసి పిల్లల ప్రాణాలు..!

**కర్నూలు నగరంలోని వన్టౌన్ కావాడి వీధి సోమవారం ఉదయం ఘోర విషాదానికి వేదికైంది. ఉదయం 9.30 గంటల సమయంలో కీర్తి స్కూల్ పాత మిద్దెలో గోడ ఒక్కసారిగా కూలిపోయింది.ఆ సమయంలో 15 మంది చిన్నారులు ఉండటంతో వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. స్థానికులు, తల్లిదండ్రులు పరుగులు తీసి పిల్లలను బయటకు తీయడానికి యత్నించారు.అయితే యూకేజీ చదువుతున్న రాఖీబ్ (5) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందాడు..**





**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

కీర్తి హై స్కూల్ గత మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్నప్పటికీ పూర్తి స్థాయి అనుమతులు లేకపోవడం విడ్డూరంగా కనిపిస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు బాహటంగానే అంటున్నారు.ఈ ఘటన చూసినా అనంతరం ఇదే ప్రశ్న తల్లిదండ్రుల మధ్యలో కూడా ఏర్పడింది. మరోవైపు చిన్న ఇరుకు గదిల్లా ఉండే పాఠశాలలో ఫైర్ పర్మిషన్ ఉందా లేదా అని ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. మున్సిపల్ ఆక్యుపెన్సీ రిజిస్ట్రేషన్ లేనట్టే కనిపిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కుమారుడు ఇటీవల పాఠశాల పై పలు అంశాలు పై ఫిర్యాదులు రావడంతో పాత్రికేయులు వెళ్లి వివరణ కోరగా తాము ఇవ్వాల్సిన వారికి అన్ని కట్టలు ముట్ట చెప్పామని బాహటంగానే చెప్పారు. తమకు అనుమతులు ఈజీగా వచ్చేస్తాయని అధికారులు తమ చుట్టాలు అన్నట్టుగా చెప్పి వారిని నానా దుర్భాషలు ఆడి పంపి వేశారు. మరోవైపు తల్లిదండ్రులు అనేకసార్లు విద్యాశాఖ అధికారుల చుట్టూ తిరిగి కళాశాలపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఆ ఫిర్యాదులు చెత్తబుట్టలో వేసినట్టుగా మారిందని మరికొందరు తల్లిదండ్రుల విద్యార్థులు మీడియా ముందు వాపోయారు.అధిక ఫీజులు.. మౌలిక సదుపాయాలు కరువు కర్నూల్ నగరంలోని పలు పాఠశాలలలో అధిక ఫీజుల దండ కొనసాగుతూనే ఉందని వాటి నియంత్రించలేని విద్యాశాఖ అధికారులు ఎందుకు పనిచేస్తున్నారని...వారు వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రెన్యువల్ క్రమంలో భాగంగా విద్యాశాఖకు చెందిన అధికారులకు భారీగా రెన్యూవల్ను చేసేముందు ఒకసారి పాఠశాలను తనిఖీ చేసి కొనసాగించాలని ఈ ఘటన చూస్తూ ఉంటేనే స్పష్టంగా కనిపిస్తుంది. కనీసం పాఠశాల ఆవరణలో సైకిల్ పార్కింగ్ కు సైతం స్థలం లేదని స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం అన్ని పర్ఫెక్ట్ గా ఉన్నాయి అంటూ రెన్యువల్ చేయడం కోసమేరుపుగా కర్నూలు నగరంలో టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలిచింది. ఇక టీచర్ల విషయానికొస్తే ప్రభుత్వం నిబంధనలో మేరకు తప్పనిసరిగా ఉన్నత విద్యతోపాటు బీఈడీ లేదా టిటిసి అయినా చేసి ఉండాలి.. కానీ నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో రెండు రిజిస్టర్ లను ఏర్పాటు చేసుకొని ఒక రిజిస్టర్ ప్రభుత్వం కోసం మరో రిజిస్టర్ కనీసం విద్య అర్హతలు లేని ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని అధికారులను మభ్యపెడుతూ కాలాన్ని ముందుకు నెడుతూ ఉన్నారు. తిల పాపం తిలపిడకడు అన్న చందంగా విద్యార్థి మృతికి ఎవరిని బాధ్యులు చేస్తారో వేచి చూడాల్సిందే.. "చదువుకోడానికి పంపిన మా బిడ్డ మృతదేహంగా ఇంటికి వచ్చాడు" అంటూ మృతి చెందిన తల్లి ఆర్తనాదం స్థానికులను కలిచివేసింది. పాఠశాల పరిసర ప్రాంతాలలోని స్థానికులు కూడా పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినప్పటికీ పాఠశాల గుర్తింపు ఎలా రెన్యువల్ ఇచ్చారా అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో స్కూల్ యాజమాన్యం మాత్రం ఎలాంటి భద్రతా ప్రమాణాలను పాటించలేదని స్పష్టంగా కనిపిస్తుంది. పాత నగరంలోని కీర్తి హై స్కూల్ లాంటి మరో 20 పాఠశాలలు సైతం ఇలానే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆ పాఠశాలను అధికారులు ఇప్పటికైనా తనిఖీ చేసి విద్యార్థుల భద్రతను కాపాడుతారో లేదో వేచి చూడాల్సిన అవసరం ఉంది. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## విచారించి న్యాయం చేస్తాం..!

**: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 81 ఫిర్యాదులు.**

**కర్నూలు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వేగవంతంగా.. పరిష్కరించండి

**: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**

**: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి :ఆదోని సబ్ కలెక్టర్**



**ఆదోని, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.1. ఆదోని పట్టణంలో సెలవు దినాలలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తరగతులు నిర్వహిస్తున్నారని దయతో విచారణ చేసి సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి నాయకులు అర్జీ సమర్పించుకున్నారు.2. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షానికి మా యొక్క నివాసం పడిపోయిందని మాకు ఎటువంటి ఆధారం లేదని దయతో విచారణ చేసి ప్రభుత్వం నుండి పరిహారం అందించాలని ఆదోని పట్టణానికి చెందిన నాగ లక్ష్మీ అర్జీ సమర్పించుకున్నారు.3. ఆదోని పట్టణానికి చెందిన మల్లికార్జున సంబంధించి దివ్యాంగుల పెన్షన్ 6వేలు వస్తుందని, నా యొక్క ఆరోగ్యం బాగాలేదని, దానిని 15వేల పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు ,డిఎల్పిఓ తిమ్మక్క, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆర్డీవో కార్యాలయపు పరిపాలన అధికారి రమాదేవి,ఉప తహశీల్దారు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను రైతులకు షరతులు లేకుండా పంపిణీ చేయాలి

**: కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి**

**కర్నూలు కార్పొరేషన్ సెప్టెంబర్ 15. ప్రభాతవార్త :**

జిల్లా రైతులకు యూరియాను షరతులు లేకుండా పంపిణీ చేయాలని కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గల మహాత్మా గాంధీ గారి విగ్రహం ముందు రైతు సమస్యలపై సూర్య ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు గారి సూచన మేరకు ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం వద్ద యూరియా కొరత కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ జాయింట్ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. యూరియా బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న విషయం మరియు కొరతతో అల్లాడుతున్న రైతుల ఆవేదన గురించి రాష్ట్రంలో యూరియా కొరతవల్ల రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా పంట నష్టపోయి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు సంభవించే వాతావరణానికి అద్దం పడుతున్న కూటమి ప్రభుత్వాల అసమర్థత పాలనకు నిరసనగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నిరసన ద్వారా రైతుల ఆవేదనను ప్రభుత్వానికి ఈ ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా హెచ్చరిస్తున్నామని షరతులు లేకుండా యూరియా విక్రయిస్తే కౌలు రైతులకు కూడా ఉపయోగపడుతుందని సూర్య ప్రకాశ్ రెడ్డి గారు తెలియజేశారు. అనంతరం కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాషా గారు మాట్లాడుతూ టమోటా, ఉల్లి, వరి మొదలగు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈ నిరసనలు గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు తీసుకువెళతామని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నామని 300 ఖరీదు చేసే యూరియా బస్తాను అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న దళారులను అరికట్టాలని రైతుల పక్షాన జాతీయ కాంగ్రెస్ పార్టీ కోరుతుంది. రైతుల ఆవేదన ఆందోళన చెంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు సంభవించకుండా తక్షణం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాక్రిష్ణ, పత్తికొండ కోడుమూరు నియోజక వర్గాల కోఆర్డినేటర్లు బి క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, వార్డు ఇన్చార్జులు ఎన్ సుంకన్న హుస్సేన్ భాష, కేశవరెడ్డి, దస్తగిరి, కిషోర్ రంగస్వామి కర్నూల్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బొగ్గుల హైమవతి, మహిళా కాంగ్రెస్ ఏ లలిత సలోమి మొదలగువారు పాల్గొన్నారు.




## అమరావతి మాదిరిగా.. నంద్యాల మెడికల్ కాలేజి గ్రాఫిక్స్ కాదు



**నంద్యాల సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి**

వైకాపా అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో కొత్తగా 17మెడకల్ కళాశాలలను ఏర్పాటుచేసేందుకు అడుగులు వేసి అధికారంలో ఉన్న సమయంలో ఐదు మెడికల్ కళాశాలలను సెప్టెంబరు 15, 2023 నాటికి అట్టహాసంగా ప్రారంభించి రెండు సంవత్సరాలుపూర్తయిందని నంద్యాలమాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్రెడ్డిఅన్నారు. దిగ్విజయంగా మూడవ సంవత్సరం మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియను అధికారంలో ఉన్న ప్రభుత్వం చేపడుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తరహాలలో గ్రాఫిక్స్తో అమరావతిని సృష్టించినట్లు వైఎస్. జగన్మోహన్రెడ్డి ఐదు మెడికల్కళాశాలలను గ్రాఫిక్ చేయలేదనడానికి నిలువైత్తు సాక్షాలుగా నంద్యాల మెడికల్ కళాశాల ఉందని, ఇది వాస్తవమని నిజాలు చారిత్రక నిర్మాణాలు కూటమిప్రభుత్వానికి రాష్ట్రహోం మంత్రి వంగలపూడిఅనితకు కనిపించలేదా అని నంద్యాల మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిసక్షర్రెడ్డి, ఎంఎల్సి ఇసాక్బాషలు మండిపడ్డారు. ఈ మేరకు వారు సోమవారం నంద్యాల ప్రభుత్వ మెడికల్కళాశాల ఎదురుగా మీడియా సమావేశం నిర్వహించి నిజాలను నిగ్గుతేల్చామని అన్నారు. అనంతరం శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి, ఎంఎల్సి ఇసాక్బాషలు మాట్లాడుతూ మాజీ సిఎంజగన్మోహన్రెడ్డి హయాంలో 17మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపట్టి, సెప్టెంబరు 15 నాటికి నంద్యాలమెడికల్ కళాశాలతో సహా మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, విజయనగరంలో అట్ట హాసంగా ప్రారంభించామన్నారు. నంద్యాల మెడికల్ కళాశాలకు అనుమతులు రావడానికి మాజీ ఎంపి పోచాబ్రహ్మనందరెడ్డి, శిల్పారవిచంద్ర కిషోర్రెడ్డి, అప్పటి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రయత్నించి చివరకు మెడికల్ కళాశాలను ప్రారంభించామని గర్వంగా చెబుతున్నామన్నారు. టిడిపి నాయకులు మెడికల్కళాశాలకు అను మతులు రాకుండ కోర్టులో కేసులు వేయగా అనేకసార్లు కోర్టుల చుట్టూ తిరిగి కళాశాలను సాధించామన్నారు. ఈ కళాశాలలో ప్రథమ, ద్వతీయ, తృతీయ సంవత్సరాలకు సంబంధించి ప్రతి సంవత్సరంలో 150మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. నంద్యాల మెడికల్ కళాశాల విద్యార్థి మహేష్ప్రథమ సంవత్సరంలో యూనివర్శిటీ టాపర్గా నిలిచారన్నది సాక్ష్యం కాదా అని ప్రశ్నించారు. ఎన్ఎంసి అనుమతులతో ప్రారంభించిన కళాశాలలను నేటికి కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం మెడికల్కళాశాలకు అనుమతులు వద్దని ప్రభుత్వ మెడికల్కళాశాలలను పిపిపి విధానంలో నిర్వహించాలని కూటమిప్రభుత్వం చేపడుతున్న విధానాలు లోపభూయిష్టమైనవని ఆరోపించారు. వైకాపా అధికారంలోనికి వచ్చిన వెంటనే పెండింగ్లో ఉన్న అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారు కళాశాలలో అధికారులతో మాట్లాడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మెడికల్ కళాశాల ఆవరణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ అధ్యక్షులు పిపి.నాగిరెడ్డి, మున్సిపల్ చైరమన్ మాబున్నిసా, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమశేఖర్రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ రామసుబ్బారెడ్డి, వైకాపా విభాగాల నాయకులు రసూల్ఆజాద్, రమణ,ప్రతాపరెడ్డి, బసవేశ్వరరెడ్డి, శివయ్య, కారురవికుమార్, దేవ నగర్బాష, జాకీర్హుసేన్, గన్నీకరీం, సోహేల్ రాణా, సాయిరాంరెడ్డి, మునయ్య, లక్ష్మీనా రాయణ,కిరణ్, షేక్ రహంతుల్లా, భాస్కర్రెడ్డి, యూసుఫ్, రామసుబ్బారెడ్డి, కాల్వనాగరాజు, పార్థసారధి, కౌన్సిలర్లు కృష్ణమోహన్, మేసాచంద్రశేఖర్ సాధిక్, సమ్మద్, అరిఫ్నాయక్, తమీమ్మజీద్, అబ్దుల్కరీం, మురళి, షేక్తోహిద్, రామచంద్రుడు, చింతశ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,సెప్టెంబరు 15,ప్రభాతవార్త:**

పట్టణంలో నివాసం ఉంటున్న ముచ్చుమర్రి గ్రామానికి చెందిన శ్రీనిత అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.5.26 లక్షల చెక్కును సోమవారం నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అందజేశారు. శ్రీనిత అనారోగ్యానికి గురి చికిత్స పొందుతుంది. ఆమెకు మెరుగైన చికిత్స నిమిత్తం సి.ఎం.రిలీఫ్ పండను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాస్కర్రెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, సురేంద్రనాథ్, ఉస్సేన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాలినడకలో ఆదర్శం..

**- మోడల్ పాఠశాలకు వెళ్లాలంటే తప్పని కాలినడక..**

**- ఇబ్బందుల్లో విద్యార్థులు..**

**కోసిగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కోసిగికి సంబందించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మోడల్స్కూల్కు వెళ్లే విద్యార్థులకు సరైన వాహన సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.. దీంతో పాఠశాలకు వెళ్లాలంటే కాలినడకనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.. మండల కేంద్రానికి మోడల్ స్కూల్ 2 కి.మీల దూరంలో ఉంది.. పాఠశాలకు వెళ్లాలంటే సమయానికి బస్సులు లేవు.. అదే విధంగా పాఠశాల వదలిన తరువాత తమ గ్రామాలకు వెళ్లడానికి సజ్జలగుడ్డం, జంపాపురం, ఐరన్గల్, కోసిగి గ్రామాలకు వెళ్లడానికి ఏ ఆటోనో పట్టుకుని ఊరికి పోవాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు.. ఇలా వచ్చి పోవడానికే సమయం సరిపోతుందని తమ చదువులు ముందుకు సాగడం లేదని వారు తెలుపుతున్నారు.. కాలినడకన పాఠశాలకు వెళ్లడంతో విద్యార్థులు అలసిపోతున్నారు.. దీంతో పలువురు విద్యార్థులు పాఠాలు వినే స్థితిలో ఉండరు.. పాఠశాల ముగిసి ఇంటికి చేరుకున్న తరువాత అలిసిపోవడంతో ఎక్కువ సేపు చదువుపై దృష్టి పెట్టలేక పోతున్నామని విద్యార్థులు తెలియజేస్తున్నారు.. ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు4 వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.. ఇందులో రెండు వందల మంది 9 నుంచి ఇంటర్ చదివే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి వసతి గృహం ఏర్పాటు చేసారు.. మిగతా విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి కోసిగి వెలుపల ఉన్న మోడల్ స్కూల్కు వచ్చి అక్కడి నుండి కాలినడకన వెళ్తున్నారు.. ఉదయం 9 గంటలకే పాఠశాల ప్రారంభమై సాయంకాలం 4.45 గంటలకు ముగుస్తుంది.. ఈ సమయాల్లో అటు ఆర్టీసీ బస్సు కానీ, ఆటోలు కానీ లేవు..దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.. సంబందిత అధికారులు చొరవ తీసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# యూరియా అందించడంలో కూటమి విఫలం

**ఆదోని, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆదోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్ అన్నారు. ఏపీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం యూరియా కొరతపై కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టడం జరిగింది. ఇ సందర్భంగా ఆదోని నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సకాలంలో యూరియా అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గత సంవత్సరంలో రైతులకు 39.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించుకోవడం జరిగింది అయితే ఈ సంవత్సరం కేవలం 32 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు మాత్రమే సరిపోతాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. గత సంవత్సరంలో పోలిస్తే ఈ సంవత్సరం ఏడు లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు కొరత ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామని కల్లబొల్లి మాటలు చెప్పి కాలం గడుపుతోందన్నారు. అనంతరం ఎమ్మిగనూరు ఇన్చార్జి ఖాసింవలి మాట్లాడుతూ అధికార యంత్రాంగం రాష్ట్ర రైతుల పట్ల నిర్లక్ష్యం చేయడంతో భారీగా ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. ఇదిలా ఉండగా మరోవైపు ప్రైవేట్ దందా ఎక్కువైపోయింది ఎరువుల వ్యాపారులు యూరియా బస్తాలను దాచిపెట్టి మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. చేసేదేమీలేక రైతులు భారాన్ని భరిస్తూ అధిక ధరలకు ఎరువులను కొంటున్నారు. ఇప్పటికే ఎక్కువ పెట్టుబడి పెట్టి ఉల్లి రైతులు మద్దతు ధర లేక కన్నీళ్లు పెడుతున్నారన్నారు. పెట్టుబడి అధికమై పంట చేతికి వచ్చిన కనీస ధర లేకపోవడంతో వచ్చిన పంటను రోడ్డులో పారదోసి రోదిస్తున్నారు. అధిక ధరలతో లాభార్జన ధ్యేయంగా పెట్టుకున్న వ్యాపారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆదోని పట్టణ అధ్యక్షుడు వై. సాయినాథ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు శ్రీనిథ్, గుజరి నూర్, ఫరూక్ అహ్మద్, రామన్న యాదవ్, నిసార్ అహ్మద్, మాణిక్యరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.




## అధికారులు మొద్దునిద్ర వీడి.. రోడ్ల మర్మత్తులు చేపట్టాలి..!

**– సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్‌కుమార్**

**కొత్తపల్లె, సెప్టెంబర్ 15, ప్రభాతవార్తః**



ఆత్మకూరు నుండి కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరం వరకు ఉన్న ప్రధానమైన రోడ్డు గుంతమయం అయి అధ్వాన్నంగా ఉంటే ఆర్ అండ్ బి అధికారులు ఆ రోడ్డువైపు కన్నెత్తి చూడడం లేదని ఆర్అండ్‌బి అధికారులు మొద్దునిద్ర వీడి ఆత్మకూరు-సంగమేశ్వరం రోడ్డుకు మరమ్మతు_లు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు వి యేసురత్నం డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని సింగరాజుపల్లె గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సంజీవిరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నుంచి సంగమేశ్వరం వైపు ప్రతిరోజు వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఈరోడ్డు అడుగడుగునా గుంతలమయం అయి చెరువులా తలపిస్తున్నాయి. ఈరోడ్డుపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుమరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో రైతులు ఎక్కువగా మొక్కజొన్న పంట సాగుచేశారు. అధికవర్షాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. నందికుంట, శివపురం వాగుల వెంట చేతికివచ్చిన పంట మొత్తం కుళ్లిపోయింది. వ్యవసాయ అధికారులు ఇప్పటికి పంటనమోదు కార్యక్రమం పూర్తిచేయలేదు. మరోపక్క రైతులకు యూరియా సకాలంలో అందడం లేదు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు, ఎమ్మెల్యేలు, మన జిల్లాలో ఉన్న మంత్రులు మనకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది అంటూ రైతులను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఈసంవత ్సరం మన రాష్ట్రానికి లక్ష టన్నుల యూరియా కోత విధించడమే కాక వచ్చిన యూరియాను కూడ అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మకై బ్లాక్ మార్కెట్‌కు తరలించి రైతులకు అందకుండా చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు పంటనమోదుచేసి వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసరం రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ అందోళన పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు, మండల నాయకులు దాసు, జ్ఞానసూర్యుడు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు మాకొద్దు

**– ప్రత్యామ్నాయ స్థలాలు చూపించండి**

**కౌతాళంరూరల్, సెప్టెంబరు15, ప్రభాతవార్త;**



జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు మాకొద్దని, ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. సోమవారం కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకట పతిరాజు, టీడీపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి కౌతాళం గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. వారు మాట్లా డుతూ కౌతాళం గ్రామానికి 5 కి.మీ. దూరంలో ఉన్న ఈచనహాల్ వంక ముంపు ప్రాంతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకొద్దన్నారు. వాటికి బదులుగా గ్రామానికి దగ్గరలో నివాసాలకు అనువైన స్థలాలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో ఎవరూ ఇల్లు కట్టుకోలేదన్నారు. ఎవరు కొత్తగా దరఖాస్తులు పెట్టుకోవద్దని, జగనన్న కాలనీలో పట్టా వచ్చిన ప్రతి లబ్ధిదారుడికి వేరేచోట కచ్చితంగా స్థలాలు ఇస్తా మని తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు సాద్రి బసవరాజు, డాక్టర్ రాజానంద్, కురువ వీరేష్, గిరి, బీజేపీ నాయకులు రామచంద్ర, సిద్ధప్ప, నరసప్పప, నభి, గొట్టయ్య, తాయన్న, గురు, సురేష్, పంపాపతి, దుర్గాదాస్, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన..

**– విజేతలకు బహుమతులు ప్రధానం**

**గోనెగండ్ల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గోనెగండ్లలో చింతలాముని నల్లారెడ్డి స్వామి వారి దశమి మహోత్సవం సందర్భంగా జరిగిన రాష్ట్ర స్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలలో విజేతలకు సోమవారం రాత్రి నిర్వాహకులు బహుమతులు ప్రధాన ం చేశారు.ఈ పోటీలకు పలు ప్రాంతాలనుంచి పోటీ దారుల వచ్చారు.ఆరుపళ్ల సైజ్ పోటీలలో ప్రథమ బహుమతి కర్నూలు జిల్లా బీఎల్‌కే వెంకటగిరికి రూ.40 వేలు,రెండవ బహుమతి గుంటూరు జిల్లా శ్రీనివాసులకు రూ.30వేలు,మేడవ బహుమతి కర్నూలు జిల్లా బీఎల్‌కే వెంటకగిరికి రూ.20వేలు,నాలుగోబహుమతి కొత్తురు గ్రామ బీఎస్ఎస్ రెడ్డ్ ి కి రూ.10వేలు,నాలుగు పళ్ల సైజ్ పోటీలలో మొదటి బహుమతి చిన్ననేలటూరు గ్రామానికి చెందిన గాజులకుమారస్వామి,రూ.30వేలు రెండవ బహుమతి పగిద్యాల గ్రామానికి చెందిన రవికుమార్‌కు రూ.20వేలు,మూడవ బహుమతి రోళ్ల పాడు ప్రభాకర్‌రెడ్డికి రూ.అందజేశారు.అలాగే న్యాకేటగిరి బండలాగుడు పోటీలలో మొదటి బహుమతి రూ.50వేలను ప్రకాశం జిల్లా పుచ్చకాయలశేషాది చౌదరి గెలుచుకున్నారు.రెండవ బహుమతిని గుంటూరు జిల్లా చౌదరి కొండబాలవారి పాలేం రూ.40వేలను,మూడవ బహుమతి రూ.30వేలను నాగర్ కర్నూలు రాయవర ం గ్రామానికి చెందిన అక్షరరెడ్డి,నాల్గో బహుమతి రూ.20వేలను అనంతపురం జిల్లా ఆముదాల రమేష్ గెలుచుకున్నారు. ఐదో బహుమతి రూ.10వేలను గద్వాల జిల్లా మేడి కొండ సద్దామ్ హుసే ్న్,ఆరో బహుమతిని ఎమ్మిగనూరు దుబ్బన్న,రంగస్వామి రూ.5 వేలను గెలుచుకున్నారు.వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఉసేన్,గానిగ రహంతుల్లా,శివన్న,నూరఅహ్మద్,గోపాల్,వెంకటేష్,మాబు,భాస్కర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామికి కళ్యాణం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కే ంద్రంలోని కొండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాంకోసిమెంట్ యాజమాన్యం వారు రూ.7.50 కోట్లతో దేవాలయాన్ని పునరుద్దరించి ధ్వజస్థంభ పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించి 41 రోజులు పూర్తి అయిన సందర ్భంగా సోమవారం రాంకో యాజమాన్యం ప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామికి కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాంకో ప్రసిడెంట్ రామరాజు, రాంకో ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో.. హిందీ దివాస్, ఇంజనీర్స్ డే వేడుకలు..

**ఆదోనిలీగల్, సెప్టెంబరు15, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో సోమవారం హిందీదివాస్ మరియు ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.రమేష్‌బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 14న దేశ అధిఆర భాషగా హిందీ గుర్తించబడిన విషయాన్ని గుర్తు చేశారు. ఉత్తర భారతదేశంలో హిందీ విస్తృతంగా మాట్లాడుతున్నారని, 1949లో రాజ్యాం సభ హిందీని అధికార భాషగా ప్రకటించిందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో 40 శాతంకు పైగా ప్రజలు హింని మాట్లాడుతున్నారన్నారు. అలాగే ఇంజనీర్స్‌డే సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ భారతదేశ మహనీయ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివన్నారు. ఆయన జీవితం, కృషి గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్లు, భవనాలు, ఆనకట్టల నిర్మాణం వంటి ఇంజనీరింగ్ రంగంలో ఆయన ముందుచూపుతో చేసిన సేవలు విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బి.వెంకటేశ్వర్, సుశీల, లావణ్య, మెహ్రూనీస పాల్గొన్నారు.

## ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు

**– ఇంజనీర్ల సేవలు మరువలేనివి – లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు**

**ఆదోని టౌన్, సెప్టెంబరు15, ప్రభాతవార్త;**




ఆదోని పట్టణంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఇంజనీర్, సీనియర్ లయన్, ఉపాధ్యక్షులు గోవిందరాజమూర్తి మాట్లాడుతూ ప్రముఖ భారతీయ ఇంజనీర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవాన్ని జాతీయ ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఆయన గొప్ప ఇంజనీర్ అయిన, భారతరత్న గ్రహీత అని తెలిపారు. దేశంలోని అనేక ప్రాజెక్టులను, వంతెనలను, రహదారులను ఆయన పర్యవేక్షించారన్నారు. ఇంజనీర్లు అయిన హరిత, యశస్విని, లక్ష్మణ, అలేఖ్య, కిరణ్, నితిన్, మొహంతేష్, అభియన్ తదితరులను ఘనంగా సన్మానిం చారు.లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్‌గుప్తా, కోశాధికారి వనపరాజు పాల్గొన్నారు.

## వెంకటసాయి ట్రేడర్స్ చేతులమీదుగా.. కుట్టు మిషన్లు అందజేత

**– కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి – వెంకటసాయి ట్రేడర్స్ సదాశివరావు, వేణుగోపాలరావు**

**దేవనకొండ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన దేవనకొండలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో రెండు కుట్టు మిషన్‌లను దేవనకొండ వెంకటసాయి ట్రేడర్స్ సదాశివరావు, వేణుగోపాలరావు చేతులమీదుగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు కుట్టు మిషన్ నేర్చుకుంటే రాబోయే రోజుల్లో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కృష్ణమూర్తి, చిట్టెం నాగేష్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా మహిళ మృతి

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని కోయిలకొండ గ్రామానికి చెందిన బోయ మండ్ల సరస్వతి(45) కంభా లపాడు,పెనుమాడ గ్రామాల మధ్యన కూలీలతో వెళుచున్న ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెం దిన సంఘటన చోటుచేసుకున్నది.కుటుంబసభ్యుల వివరాల మేరకు మృతురాలు కూలీ ప నుల నిమిత్తం 20మంది కూలీలతో ఎరుకలచెర్వు గ్రామానికి ఉదయం 8గంటల ప్రాంత ంలో బయలు దేరి వెళ్లారు ట్రాక్టరు కంభాలపాడు దాటి కొద్దిదూరం వెళ్లాక రామలక్ష్మమ్మ బావి దగ్గర మలుపు వద్ద బేరింగు విరిగిపడి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కూలీలంతా ట్రాలీ క్రింద ఇరుక్కుకొని పోయారు.మిగతా వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు.ఈ మెకు ట్రాలీ ముందు భాగం పడటంతో ఛాతీపైన బలమైన గాయం కావడంతో అక్కడే కూలపడిపోయింది.చుట్టుప్రక్కల వారు అందరు కలిసి ట్రాలీని లేపారు.మిగతా అందరు బయట పడ్డారు.గాయాల పాలు అయిన ఈమెను చికిత్స నిమిత్తం తరలిస్తుండగా కంభాలపాడు సమీపంలోకి రాగానే మృతి చెందింది.ఈమెకు ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భర్త బాలమద్ది ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.

## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభయాన్ గోడ పత్రిక అవిష్కరించిన జేసి

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



ఈ నెల 17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్న స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభయాన్ అను కార్యక్రమంపై జిల్లా జాయింట్ కలెక్టర్ హారిచరణ్, డిసిహెచ్ఎస్ డాక్టర్.లలిత,ఐసిడియస్ పీడి లీలావతి చేతుల మీదుగా గోడ పత్రకను విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య సేవలు అంధించడం, ఈఎన్‌టి కంటి, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, దంతాల పరీక్షలు, క్యాన్సర్ స్కీనింగులు, రోగనిరోధక సేవలు, మాతా శిశు సంరక్షణసేవలు, ప్రసాథమిక పట్టణ ఆరనోగ్య కేంద్రాలు, ఆయుస్మాన్ ఆరోగ్యకేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించబడుతాయని, ప్రజలు వినియోగించుకొవాలని వారు తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ దుర్మార్గం

**– ఎస్ఎఫ్ఐ నాయకులు**



**ఆదోనిలీగల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త;** పట్టణ శివారులోని ఆరేకల్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల రహదారిపై ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో ఆదోనిలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధిఆరంలోకి వచ్చాక కళాశాల పనులను నిలిపివేసి పీపీపీ పద్ధతిలో కొనసాగించడానికి క్యాబినేట్ తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ప్రయివేటీకరణతో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలని డిమాండ్ చేశారు. పీపీపీ విధానాన్ని రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శశిధర్, నాయకులు రిషి, మోహన్, రాజు, మహేష్, తేజ, మహేష్ పాల్గొన్నారు.

## వందశాతం ఫలితాలు సాధించాలి

**– మోడల్‌స్కూల్ రాష్ట్ర విద్య విషయక పరిరక్షణ అధికారి కృష్ణవేణి**

**మహానంది, సెప్టెంబర్ 15, ప్రభాతవార్తః**



పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధించాలని మోడల్ స్కూల్ రాష్ట్ర విద్య విషయక పరిరక్షణ అధికారి కృష్ణవేణి అన్నారు. సోమవారం తిమ్మాపురం మోడల్ స్కూల్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా ఎంసెట్, నీట్ కోచింగ్ ఇవ్వాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సకల సౌకర్యాలు కలిగిస్తుందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు కూడ కృషిచేయాల్సి ఉంటుందన్నారు. అందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. విద్యార్థుల్లో భయాందోళన కాకుండా పరీక్షలకు సంబంధించి అశించిన ఫలితాలు రాబట్టోచ్చన్నారు. ఈఫలితాలు రావాలని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మోడల్‌స్కూల్ రాష్ట్ర విద్య విషయక సహాయ పర్యవేక్షణ అధికారి సలీం బాష, మండల మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కమ్మరచేడు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**ఆలూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త;**



మండలంలోని కమ్మరచేడు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం 2015లో ఈ ఆసుపత్రి నిర్మాణం చేపడితే 2018లో ఆసుపత్రిని ప్రారంభించిందన్నారు. ఆసుపత్రి భవనం నిర్మించిన ఆరు సంవత్సరాలకే ఇలా పెచ్చులు ఊడుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ గదిలో పరిశీలించిన రెండు నిమిషాల్లో భవనంపై భాగం పెచ్చులు ఊడి పడ్డాయన్నారు. కమ్మరచేడు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరికీ ఇక్కడ వైద్యం చేయించుకోవాలన్నా భయమేస్తోందన్నారు. డాక్టర్లు, నర్సులు బిక్కుబిక్కుమంటూ వైద్యం అందిస్తున్నారన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుత్నున కూటమిప్రపభుత్వం, ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదన్నారు. తమ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సచివాలయాలను ఎంతో నాణ్యతగా నిర్మించిందని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నాణ్యత డొల్లగా మారిందన్నారు. డీఎంహెచ్‌ఓ ఇప్పటికైనా స్పందించి ఆసుపత్రికి వచ్చి చూసి పరిశీలించాలన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికోన్నతపాఠశాలలో హిందీ దివస్‌వేడుకలు

**చాగలమర్రి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన చాగలమర్రిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో హిందీ దివస్ సందర్భంగా ప్రదానోపాధ్యాయురాలు శివలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి హిందీ ఉపాధ్యాయురాలిని సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నలక్ష్మి, ప్రవీణ, స్వరూపరాణి, సంగీత, దిల్షాద్‌బేగం, మల్లికార్జున, పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**

ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని కార్మికులకు శాపంగా మారిన జిఓ నెంబర్21,31ని రద్దు చేయాలని ఏపి ఆటోవర్కర్స్ యూనియన్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు యేసయ్య ఆధ్వర్యంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి,ఆటోకార్మికులతో కలిసి పాతబస్టాండ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ వాహనమిత్ర లబ్దిదారులకు ఎటువంటి షరతులు లేకుండా పథకాన్ని అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు గిరి,సిపిఐ నాయకులు మబ్బులు, నారాయణ, మధు, సూరి, ఆటోకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరహాల్‌లో 5 మంది ఉపాధ్యాయ పోస్టులు సాధించడం హర్షణీయం

**– హర్షం వ్యక్తం చేసిన ఉప్పరహాల్ టీడీపీ గ్రామాధ్యక్షులు ఈరన్న**

**కౌతాళంరూరల్, సెప్టెంబరు15, ప్రభాతవార్త;**



మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో 5 మంది అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టులు రావడం పట్ల ఉప్పరహాల్ టీడీపీ గ్రామాధ్యక్షులు ఈరన్న, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించారన్నారు. ఈ మెగా డీఎస్సీలో ఉప్పరహాల్ గ్రామం నుంచి 5 మంది ఉపాధ్యాయ కొలువులు సాధించారన్నారు. ఎస్జీటీ కన్నడ విభాగంలో బోయ రేణుకమ్మ, అగసార సరస్వతి, అగసార శశిధర్, ఎస్ఏ గణితం విభాగంలో చాకలి నీలమ్మ, ఎస్ఏ కన్నడ బయోలాజికల్ సైన్స్ విభాగంలో ఎర్రిస్వామి ఎంపికై ఉద్యోగాలు సాధించారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెడుతున్న వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని నిరుద్యోగులు ముందుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే మెగా డీఎస్సీ సాధ్యమయ్యిందన్నారు.

## అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థినికి జనసేన పార్టీ ఆర్థిక సాయం

**– ప్రతిభ గల పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తాం – జనసేన పార్టీ నాయకులు**

**దేవనకొండ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త;**



దేవనకొండ గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బైని పరశురాముడి కుమార్తె బైని పూజితకు అగ్రికల్చర్ బీఎస్సీ రెండో సంవత్సరం చదువుతోంది. పూజితకు సంవత్సరానికి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తెర్నేకల్ వెంకప్ప సహకారంతో జనసేన పార్టీ నాయకులు అందించారు. సోమవారం జనసేన పార్టీ నాయకుఉలు, వీర మహిళ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ అలాగే పూజితకు అగ్రికల్చర్ బీఎస్సీ చదువు పూర్తి అయ్యేంతవరకు ప్రతి సంవత్సరం ఇదేవిధంగా రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. భవిష్యత్‌లో పేద విద్యార్థిని, విద్యార్థులు మంచిగా ఎదగాలని, చదువులో రాణించాలని పిలుపునిచ్చారు. చదువులో ప్రతిభ గల విద్యార్థులకు జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయం అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ జనసేన నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజినేయులు, బాలు, గోవిందు, వీర మహిళ సరోజ, చంటి, రంగస్వామి, బొడ్డు నాగరాజు, ఈశ్వర్, సతీష్, డి.జె.రంగస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య తనవృత్తిలో నైపుణ్యం, నిబద్ధతలతో భవిష్యత్తుతరాలకు మార్గదర్శకం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 15, ప్రభాతవార్తః**



విశే ్వశ్వరయ్య తనవృత్తిలో నైపుణ్యం, నిబద్ధతలతో భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా నిలిచారని రాయలసీమ విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్ కొనియాడారు. మోక్షగుండం వారి జయంతి సందర ్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఇంజనీర్స్ డే వేడుకలకు ఆచార్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరయి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వివిధ సాగు, తాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశం గర్వించదగ్గ ఇంజనీరని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారత రత్న బిరుదుత సత్కరిందన్నారు. హైదరాబాద్ నగరాన్ని మూసీనది వరదల బారీనుండి రక్షించడంలో మోక్షగుండం వారి కృషి ఎంతో ఉందన్నారు. ఎన్నో ఆనకట్ట నిర్మాణానికి, పరిశ్రమల స్థాపనకు మార్గదర్శకులుగా నిలిచిన మోక్షగుండం వారి స్ఫూర్తిని భవిష్యత్తుతరాలు అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వరి ్కటి ఇంజనీరింగ్ కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాంభోట్ల శ్రీరామాలయాన్ని వెంటనే అభివృద్ధి చేయాలి



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దాదాపు 110 సంవత్సరాల చరిత్ర కలిగిన నగరంలోని అతిపురాతన రామాలయం అప్పటి నగర ప్రధాన వీధిలో పవిత్ర తుంగభద్రనది తీరాన బ్రహ్మశ్రీ గోకర్ణం రాంభోట్లస్వామివారు తమ స్వంత ఖర్చులతో ఈ మహా ఆలయాన్ని నిర్మించారు. దాతల సహకారంతో మాన్యం భూములు సేవల కోసం ఏర్పాటు చేశారు. అంగరంగవైభవంగా జరిగే శ్రీగణేష్ మహోత్సవ శోభాయాత్ర అక్కడి నుండే ప్రారంభం అవుతుంది. కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగుబంగారం ఆ రామయ్య... అంతటి వైభవోపేతంగా నడిచే ఆలయం నేడు ఆ వైభవమంతా కరువై భక్తులు రావడం కూడ కష్టమనే స్థితికి చేరింది. దేవాదాయ ధర్మదాయశాక ఆధ్వర్యంలోకి వెళ్లిన ఆలయం ఆలనా పాలనా క్రమేపి తగ్గుతూ వచ్చింది. ఈ ఆలయ దీనస్థితిని గమనించిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర, జిల్లా కార్యకర్తలు ఈరోజు హిందూ సమాజాన్ని ఈ ఆలయం వైపు చూసేలా చేసింది. విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు విశేషంగా హిందూ బంధువులు తరలివచ్చారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టి సి మద్దిలేటి మాట్లాడుతూ రాంభోట్ల దేవాలయం ఈరోజు పాడుబడిపోయి కూలడానికి సిద్దంగా ఉన్న దీనిని దేవాదాయ ధర్మదాయశాఖ ప్రత్యేక చొరవతీసుకొని అన్నిరకాలుగా అభివృద్ది చేయడానికి ప్రయత్నించాలని కోరారు. కన్వీనర్ టి ప్రతాపరెడ్డి మాట్లా డుతూ శ్రీరాంభోట్ల దేవాలయ పరిస్థితిని గమనించి కొన్ని డిమాండ్ల దేవాదాయ శాఖ ముందుంచడం జరుగుతుందన్నారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ అత్యంత పురాతన చరిత్ర కలిగిన ఈ ఆలయానికి తగిన రక్షన లేక అసాంఘీక కార్యకలాపాలు జరుగుతు న్నాయని ఎన్నోవ్యయ ప్రయాసాలకోర్చి ఆలయాన్ని నిర్మించిన గోకవర్ణం రాంభోట్ల వారి చితాభస్మ సమాధి కూడ నిర్లక్ష్యానికి గురైపాడు బడిందని మరమ్మత్తులు చేసి సుందరికరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ శేషు యాదవ్, ఆలయ కమిటీ ఛైర్మన్ దీపిక, వాసుగారలు మాట్లాడుతూ తాము ఎన్నో సంవత్సరాలు ఆలయంలో సేవలు చేస్తున్నా మని ఆలయా నికి కావాల్సిన కాంట్రి బ్యూషన్ డబ్బు రూ.20 లక్షలు నగరంలోని పెద్ద వాళ్ళతో మాట్లాడి దేవాదాయశాఖకు కట్టడం జరి గిందని కోటి 25 లక్షల రూపాయలతో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో ఇక్కడ నివసించే పేదల కోసం కళ్యాణ మండపం కట్టించడం జరిగిందని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు, జిల్లా సహకార్యదర్శి గూడూరు గిరిబాబు, నీలి నరసింహా, నేసనలిస్టు గణేష్, ఉపేంద్ర నాయక్, బజరంగదళ్ కార్యకర్తలు శివ, చామిరాజు, సురేష్, జెపి సింగ్ పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు ఆహ్వానం పలికిన ఆర్యవైశ్యులు

**రుద్రవరం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన రుద్రవరం లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో సోమవారం 2025 దసరా ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. రామడుగు కౌశివిశ్వ నాథశర్మ ఆధ్వర్యంలో అమ్మ వారిదగ్గర ఆహ్వానపత్రికను ఉంచి ప్రత్యేకపూజల అనరంతరం ఆవిష్కరించారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు చోళవేటిసూర్య నారాయణ, కోశాధికారి పెరుమాళ్లనరసింహయ్య,సెక్రటరీ పాలూరువెంకటసుబ్రమణ్యం, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి మొదటిపత్రికను సమర్పించి అనంతరం పూజారికి అందజేశారు. అనంతరం గ్రామంలోని ఆర్యవైశ్యులఇంటింటికి వెళ్లి ఆహ్వానపత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు మాట్లాడుతూ 1896 నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభమైనాయన్నారు. ఈనెల 22నుంచి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాల్లో ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రుద్రవరం గ్రామ మండలపరిసర ప్రాతాల ప్రజలు కార్యమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మోహన్ కృష్ణ, రాజు, వెంకటేశ్వర్లు, భరత్, సురేంద్ర, పాల్గొన్నారు.

## మారుతి నగర్‌లో సమస్యలు పరిష్కారించాలి



**నందికొట్కూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** పట్టణంలోని మారుతి నగర్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని సి.పి.ఎం. పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం మరియు మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు, సిపిఎం నాయకులు టి.గోపాలకృష్ణ, బెస్తరాజు, ఉస్మాన్‌భాష మాట్లాడుతు మున్సిపాలిటి పరిధిలోని మారుతి నగర్ కాలనీలో 2004 సంవత్సరంలో దాదాపు 1200 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చారని కాలనీలో రోడ్లు, కాలువలు, కరెంట్, నీటి వసతి లేక పోవడం వలనఅనేక మంది నివాసం ఉండలేక కాళీ చేసి వెళ్ళి పోతున్నారని వారు తెలిపారు. అప్పు చేసుకొని ఇళ్ళు నిర్మించుకున్న వారు కరెంట్ బిల్లులు,ఇంటి పన్నులు చెల్లిస్తున్నారని, కానీ కాలనీలో ఎలాంటి వసతులు లేవని, వర్షాలు వస్తే డ్రైనేజి లేక పోవడంతో కాలనీలోని ఇళ్ళ అన్ని నీట మునుగుతున్నాయని కావున పాలకులు, అధికారులు ఇప్పటికైన స్పందించి సమస్యలు పరిష్కారించాలని లేని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని వారు తెలిపారు. సిపిఎం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు



**తుగ్గలి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఈ నెల 17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు మండలంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద డాక్టర్.అమర్నాథ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ ఐసంక్షేమ శాఖ ద్వారా రెండు వారాల పాటు కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశ్యాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ప్రధానంగా మమిళ ఆరోగ్యంపై అవగామాన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అంధించడం, పోషక అహారాన్ని ప్రోత్సాహించడం కుటుంబాలను స్వశక్తి చేయడం అనగా తమ జీవనోపాధికి శక్తివంతంగా పని చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడానికి అందుకు దోమాద పడటం జరగుతుందన్నారు. వైద్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, మండల పరిషత్ శాఖ,డి.ఆర .డి.ఏ.మొదలగుఏ శాఖల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరగుతుందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఫిజిక్స్ లెక్చరర్ సోమేష్

**- అభినందించిన ఆర్‌జిఎం విద్యాసంస్థల ఛైర్మన్, ఎండి**

**నంద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఎంఐడి ప్రాప్పరిటీ అసోసియేషన్(ఎపిఎంపిఏ) వారు 2025 సంవత్సరానికిగాను నంద్యాలజిల్లానుంచి ఆర్‌జిఎం వారి నంద్యాల జూనియర్‌కళాశాలలో పనిచేస్తున్న ఫిజిక్స్‌లెక్చరర్ సోమేష్ ఎంపికయ్యారు. దీనికి సంబంధించి విజయవాడలోని వైవి.రావు సిదార్థ ఎడ్యుకేషన్ కాలేజ్ కానూరు నందు ఈనెల 13న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ముఖ్య అతిథి డా.ప్రసాద్‌బాబు, డిప్యూటీ డైరెక్టర్ ఇందిరాగాంధీ నేషనల్ యూనివర్శిటి వారు ప్రదానం చేశారు. ఈ అవార్డు సాధించినందుకు ఆర్‌జిఎం విద్యాసంస్థల ఛైర్మన్ శాంతిరాముడు, ఎండి శివరాంలు సోమేష్‌ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ అక్తర్‌హుసేన్,ఎఓ జాహీర్‌హుసేన్ సహ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం సోమేష్‌ను అభినందించారు.

## నూతన విగ్రహానికి ఎంఎల్‌ఏ రూ.20వేలు విరాళం

**- విగ్రహం పగులగొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి**



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ఆలూరు మండలం మణేకుర్తి గ్రామంలో కురువల ఆరాధ్యదైవమైన శ్రీభక్తకనకదాసు విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టడంతో నూతన విగ్రహం ఏర్పాటుకు ఆలూరు ఎంఎల్‌ఏ బుసినే విరుపాక్షి తన వంతుగా సోమవారం రూ.20వేలు విరాళం అందించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ విగ్రహం పగులగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విగ్రహం పగులగొట్టడం నీచమైన పని అన్నారు. విగ్రహం పగులగొట్టినవారిపై చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఎంఎల్ఏ డిఎస్‌పిని కోరారు. గ్రామాల్లో ఎవరు గొడవలు సృష్టించవద్దని సూచించారు. జిల్లాకలెక్టరుతో మాట్లాడి ప్రస్తుతం విగ్రహం ఉన్న చోట నూతన విగ్రహం ఏర్పాటుచేసేలా వినతి పత్రం అందజేస్తానన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు విగ్రహాలు ధ్వంసం చేయడం అనేది ఎక్కడ జరుగలేదని ఎంఎల్‌ఏ బుసినే విరుపాక్షి తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి, వైకాపా మండల కన్వీనర్, జెడ్‌పిటిసి, ఎంపిపి, సర్పంచ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గసభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, వైస్‌ఎంపిపిలు, ఎంపిటిసిలు, కో కన్వీనర్,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రామికుల హక్కుల కోసమే కమ్యూనిష్టు పార్టి ఆవిర్బావం

**: రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** శ్రామికుల,కర్షకుల హక్కుల సాదన కోసమే వంద సంవత్సరాల క్రితం భారత కమ్యూనిష్ట ఆవిర్బావం జరిగిందని ఏ.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణఅన్నారు. సోమవారం మండల పరిదిలోని కటారుకొండ గ్రామంలో పార్టి ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వంద మొక్కలు నాటే కార్యక్రమంనుచేపట్టారు. కమ్యూనిష్టు పార్టి స్వాతంత్ర్యంనకు పూర్వమే ఏర్పడి బ్రిటిషు వారికి ఎదురు నిలిచి బానిసత్వం రూపు మాపాలని పోరాటాలు చేసి ఎందరో అమరులు అయ్యారన్నారు. ఇప్పుడున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుధర కల్పిస్తా మని అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడంతో పండించిన పంటలను పారబ్రోసి పరిస్థితి తలెత్తింది అన్నారు. రైతుల ఆత్మహత్యలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చి వీరే ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం అన్ని రాజ్యంగ వ్యవస్థలను తన చేతిలో పెట్టుకొని తనకు ఎదురు ప్రశ్నించే పార్టిలపై సి.బి.ఐ.ఈడి,తదితర వ్యవస్థలను వీ టిపై ప్రయోగించి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ వ్యవసనుమార్చల న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గసభ్యులు రామాంజినేయులు, కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు గామసర్పంచు లెనిన్‌బాబు, క్రిష్ణగిరి మండల కార్యదర్శి రవిమోహన్,గ్రామ నాయకులు ఖలీల్‌భాషా, రంగన్న, గోపాల్, పూడిచెర్ల చెన్నయ్య పాల్గొన్నారు.

## ఎపి మోడల్‌స్కూల్‌లో మధ్యాహ్నభోజనం తనిఖీ..

**: విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించకపోతే తగిన చర్యలు**



**పగిద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** పగిద్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో మధ్యాహ్నభోజన పథకంను సోమవారం మధ్యాహ్నం ఇన్‌చార్జ్ మండల అభివృద్ధి అధికారి ఎంజి నాగేంద్రకుమార్, మండల విద్యాఖాధికారులు పి.సుభాన్, మురళీమోహన్‌రెడ్డిలు తనిఖీ చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం రుచికరమైన ఆహారం అందించకపోతే తగిన చర్యలు తీసుకుంటామనీ మధ్యాహ్నం భోజన నిర్వాకులకు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఎంజి నాగేంద్రకుమార్ తెలిపారు. భోజనం రుచికరంగాలేదనీ విద్యార్థుల నుండి ఫిర్యాదులు వచ్చాయనీ అలా రాకుండా చూసుకోవాలన్నారు. భోజనం ఆయన తిని చూసి పలుకుగా వుందనీ, రుచికరంగా వుండేవిధంగా భోజనం తయారు చేయాలనీ మధ్యాహ్నభోజన నిర్వాకులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పాఠశాల అధ్యాపక బృందం పర్యవేక్షించాలనీ ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఎంజి నాగేంద్రకుమార్ సూచించారు. ప్రిన్సిపాల్ మల్లికార్జన రెడ్డి, సీనియర్ లెక్చరర్ కిరణ్మయి పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం - ఈవో

**మహానంది, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో శ్రీకామేశ్వరీదేవి అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్ అలంకరణతో భక్తులు ఆనందపడేలా చుస్తామన్నారు. దసరా పండుగ రోజున ఎన్నడులేనివిధంగా అమ్మవారిని శివ కామేశ్వరి(అర్ధ నారీశ్వరిగా) అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు కళ్యాణమండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర్‌శర్మ, హనుమంతు శర్మ, ప్రధాన అర్చకులు జనార్ధన్‌శర్మ, కొమ్మొద్ది శంకరయ్య, ప్రకాశం శర్మ, సురేంద్ర శర్మ, జనార్ధన్ శర్మల ఆధ్వర్యంలో ఆహ్వానపత్రికలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఏఈవో మధు, సూపరింటెండెంట్స్ శశిధర్‌రెడ్డి, నీలకంటేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

## ఆస్పరి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి



**ఆస్పరి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మండలంలో అధికార వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే ఆస్పరి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహాసిల్దార్‌కు రామేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతు మండలంలో అధిక వర్షాల వలన హంద్రీ నది ప్రవాహ ప్రాంతాలైన ముత్తుకూరు, పుట్టుకలమర్రి, వలగొండ, బిల్లేకల్, పుప్పలదొడ్డి, కైరుప్పల,కారుమంచి, గ్రామాలలో రైతులు వేసిన పత్తి, మిరప, వేరుశెనగ తదితర పంటలు పూర్తిగా నీట మునిగి నష్టం జరిగిందని, రైతులకు అధిక పెట్టుబడుల పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాల వలన పూర్తిగా నష్టపోయారని, ఒక్క ఎకరానికి లక్ష రూపాయలు వరకు పెట్టుబడి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితుల లేవని కావున ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని అలాగే కరువు మండలముగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి హానుమంతు, సీనియర్ నాయకులు ఉరుకుందప్ప, గోవిందు, గోపాల్, ఈరన్న, రవి. పవన్ పాల్గొన్నారు.

## తాగునీరు కలుషితంగాకుండా చర్యలు తీసుకోవాలి

**- మేజర్ గ్రామ పంచాయతీ ఎదుట సీపీఎం నాయకుల ధర్నా**




**ఆలూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన ఆలూరులోని జీరా వీధిలో తాగునీరు వచ్చే పైపులైన్‌లలో డ్రెయినేజీ నీరు కలవడంతో కలుషితమవుతున్నాయని, వాటిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాలని సీపీఎం ఆదధర్వ్యంలో జీరా కాలనీవాసులు సీపీఎం ఆధ్వర్యంలో ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి మాట్లాడుతూ ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, 15 రోజులైనా అనేక వీధుల్లో నీరు సక్రమంగా రావడం లేదన్నారు. జీరా వీధిలో తాగునీటి పైపులైన్ లీకేజీ వల్ల డ్రెయినేజీ నీరు కలుషితమై ఆ కాలనీవాసులంతా అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఆ లీకులను సరి చేయమంటే గ్రామ పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. సిద్దేశ్వర కాలనీ కటిక చీకటిలో మగ్గుతుందని, వీధి లైట్లు కూడా వెలగడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జిలానిబాషాకు వినతి పత్రం అందించారు. వార్డు మెంబర్ జీరాగౌడ్, ఎంపీటీసీ నాగమ్మ, రైతుసంఘం మండల కార్యదర్శి యు.ఈరన్న, సీఐటీయూ నాయకులు వీరేష్, నాగరాజ్, జీరా వీధి కాలనీవాసులు గీతమ్మ, వసంతమ్మ, లలితమ్మ, నాగార్జున, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయించాలని జెసి గారికి వినతిపత్రం



**కర్నూలు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి :** జిలాలోని కర్నూలు ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని డిపోలలో మెకానికులుగా స్వీపర్లుగా పనిచేసి నటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు గుత్తేదారు నుండి కనీస వేతనాలు అమలు చేయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ అన్ని రకాల సెలవులు అమలు చేయించాలని నేడు కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నవ్య ఐఏఎస్ గారికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, ఆర్టీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హనీఫ్ లు ప్రజా సమస్యల పరిష్కార పరిష్కార వేదికలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆర్టీసీ డిపోలలో, బస్టాండ్లలో మెకానికులుగా అసిస్టెంట్ మెకానికులుగా, స్వీపర్లు గా పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు ఆర్టీసీ యాజమాన్యంతో చేసుకున్నటువంటి అగ్రిమెంట్లో పొందుపరిచినటువంటి కనీస వేతనాల్ని అమలు చేయకుండా కార్మికుల జీతాల్లో కోత విధిస్తూ, పిఎఫ్,ఇఎస్ఐ అమలు చేయకుండా,వారాంతపు సెలవులు, ఆర్జిత సెలవులు,పండగ సెలవులు అమలు చేయకుండా నిబంధనలు ఉల్లంఘిస్తున్నటువంటి సదరు కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని వారు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నవ్య శ్రీ ఐఏఎస్ గారికి తెలియజేయడం జరిగింది. ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్నటువంటి మహిళా స్వీపర్లను కాంట్రాక్టర్లు గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఎక్కువ మాట్లాడితే పనిలో తీసేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అగ్రిమెంట్లో పొందుపరిచినటువంటి మెకానిక్లకు 17వేల రూపాయలు, స్వీపర్లకు లకు 11000 వేతన మమ్మల్ని చేయించాలని లేకపోతే ఏఐటీయూసీ ఆందోళనలకు పూనుకుంటామని వారు తెలియజేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గారు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉన్నటువంటి జిల్లా కార్మిక కమిషనర్ గారికి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ గారికి కాంట్రాక్టర్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వీరి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పాండురంగ,గని, సుందర్రాజు, వెంకటేష్, శీను, కాశీం అల్లా బకాష్, సూరి, బసప్ప, గోపాల్ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు మిడుతూరు మండల సర్వసభ్య సమావేశం

**మిడుతూరు, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల 16న మండల సర్వసభ్య సమావేశం యం.పి.పి. మల్లు వెంకటేశ్వరమ్మ అధ్యతన జరుగుతందని మండల అభివృద్ధి అధికారి దశరతరామయ్య తెలిపారు. సమావేశానికి ఎం.పి.టి.సి.లు, సర్పంచులు, జడ్పీటిసి సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని కావున అన్నిశాఖల అధికారులు తప్పని సరిగా పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**- డాక్టర్ విజయభాస్కర్**



**పగిద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** రైతులు పశువులకు సకాలంలో గాలికుంటు నివారణకు టీకాలు వేయించాలనీ ప్రాతకోట పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ డిపి.విజయభాస్కర్ కోరారు. సోమవారం ప్రాతకోటలో గాలికుంటు వ్యాధినివారణకు పవులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ డిపి. విజయభాస్కర్ మాట్లాడుతూ జాతీయ పశువ్యాధినియంత్రణ పథకం ద్వారా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వతేదీ నుండి అక్టోబరు 15వతేదీ వరకు నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధినివారణకు ఉచితంగా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఆవులకు గేదెలకు 5 నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు వేయించాలన్నారు. టీకాలు వేయించడం వల్ల పాలుపడిపోకుండా దూడలు అనారోగ్యభారిన పడకుండా ఉంటాయన్నారు. రైతులకు ముఖ్యంగా ఆర్థికంగా నష్టపోకుండా టీకాలు ఎంతోసహకరిస్తాయనీ, టీకాలు వేయించనిచో గెట్టెల మధ్య, నాలుకమీద చిగుర్ల మీద దీర్ఘకాలిక పుండ్లురావడంతో క్రమంగా పశువు క్షీణించి పాలదిగుబడి తగ్గిపోతుందన్నారు. దీంతో రైతు నష్టపోయే అవకాశము ఎక్కువగావుందన్నారు. కావున ప్రతి సంవత్సరం గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించవలసిందిగా రైతులను పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ డిపి.విజయభాస్కర్ కోరారు. జూనియర్ వెటర్నిఅసిస్టెంట్ రామకృష్ణ, పశువైద్యసహాయకురాలు ఎ.సంధ్య రైతులు పాల్గొన్నారు.

## అన్నదాన పథకానికి విరాళాలు



**మహానంది, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి విరాళాలు అందజేశారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్‌రెడ్డి రూ.10,116లు విరాళంగా ఆలయ పర్యవేక్షకులు నీలకంఠరాజుకు అందజేశారు. అలాగే నంద్యాలలోని నూనెపల్లెకు చెందిన రమాదేవి రూ.10,116లు అందజేశారు. విరాళాలు అందజేసిన దాతలను అభినందించి బాండులను స్వామివారి ప్రసాదాలు అందజేశారు. వారి వెంట అన్నదానం ఇంచార్జి రామ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోక్షగుండం జయంతి వేడుకలు..

**పాణ్యం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ శాంతి రాముడు, డైరెక్టర్ అశోక్ కుమార్, వివిధ విభాగాల హెచ్వోడీలు అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ టిడిపి పోటా.. పోటీగా .. ఆదోని మెడికల్ కాలేజ్ పరిశీలన !

**: పెద్దకడబూరు నుండి తరలి వెళ్లిన వైసిపి , టిడిపి నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు..**



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** వైసిపి హాయంలో కట్టించిన ఆదోని మెడికల్ కాలేజ్ దాదాపు 60 పూర్తయి కాలేజీని కూటమి ప్రభుత్వము పట్టించుకోవడం లేదని ఈ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు సిద్ధమైందని ఇలా చేస్తే చూస్తూ ఊరుకోమని పెద్దకడబూరు గ్రామానికి చెందిన వైసిపి మండల యూత్ కన్వీనర్ ఆర్ సాయి కిరణ్ రెడ్డి తాలూకా యువ నాయకులు నరవ రాజశేఖర్ రెడ్డి దయ్యాల మహబూబ్ బాషా శివారెడ్డి తదితరులు హెచ్చరించారు. సోమవారం ఆదోని ఎమ్మిగనూరు నాయకులతో కలిసి మెడికల్ కాలేజీని పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. అలాగే వైసిపి హాయంలో మెడికల్ కాలేజీలను పట్టించుకోలేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శశిరేఖలు మెడికల్ కాలేజీకి వెళ్లి పరిశీలించారు వైసిపి హాయంలో పూర్తి కావలసిన మెడికల్ కాలేజ్ ను జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోయాయని ఎక్కడ 60 పనులు పూర్తయ్యాయని విమర్శించారు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో మార్పులు చేసి పనులు తిరిగి ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వము సిద్ధమైందన్నారు. దీని ఓర్చుకోలేక వైసిపి నాయకులు మెడికల్ కాలేజీ లను ప్రవేట్ పరం చేస్తారని అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు ఒకే రోజు వైసిపి టిడిపి నాయకులు ఆదోని మెడికల్ కాలేజ్ బాట పట్టారు. ఒకరి ప్రభుత్వంపై ఒకరు విమర్శలు కురిపించారు మెడికల్ కాలేజీల రగడ ఎక్కడిదాకా వెళ్ళిందో వేచి చూడాల్సిందే.

## మాల, బేగారులు పుర్రెలతో నిరసన

**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



పట్టణంలో మాల, బేగారులు సమస్యలు పరిష్కరించాలని వీవర్స్ కాలనీ గ్రౌండ్ నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఎముకలు,పుర్రెలతో నిరసన తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా మాల రంగయ్య మాట్లాడుతూ చాలా ఏళ్లుగా మాల, బేగారులు విసుగు పోయారాని ఇంత వరకు ఏ ప్రభుత్వం పట్టించు కోలేదని, మాలలు సమస్య లు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కాబట్టి సోమప్ప సర్కిల్ నందు పుర్రెలు, ఎముకలతో నిరసన తెలిపారు. దళితుల మీద ఉన్న ప్రేమ, మాలలపైన ఎందుకు లేదని వాళ్లు విమర్శించారు. కాబ్బటి కూటమి ప్రభుత్వంలో నైనా మాలలకు న్యాయం జరుగుతుందని వాళ్ళు ఆశాభావం వ్యక్తం చేశారు. మాలలకు 3సెంట్లు స్థలం, ఇల్లు నిర్మించాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని వాళ్ళు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణం జరుగుతుందని మాల రంగయ్య తెలియజేశారు. మాలలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



**మంత్రాలయం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త;** గత కొద్ది రోజులుగా మండలంలోని గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారులు సోమవారం పరిశీలించారు. మండలంలోని చిలకలడోణ, కల్లుదేవకుంట, మాధవరం తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. రైతులు ఎంత మొత్తంలో పెట్టుబడి పెట్టారు, ప్రస్తుతం పంట ఏ స్థితిలో ఉంది, అధిక వర్షాలకు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటలకు తేమ ఎక్కువగా ఉన్నందున వేడికి పత్తి మొగ్గలు రాలి పోతాయన్నారు. కావునా రైతులు పొటాషియం నైట్రేట్, నానో యూరియాను కలిపి పిచికారి చేయాలని సూచించారు. వీరి వెంట ఏఈఓ తిరుమల్‌రెడ్డి, వీఏఏలు విజయ్, రాజేష్, లక్ష్మిరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల నిరసన

**- డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరిక**

**రుద్రవరం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** రుద్రవరం మండలంలో గ్రామ, వార్డుసచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపిడిఓ సుబ్రమణ్యంనకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమడిమాండ్లను పట్టించుకోకపోతే సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ మేరకు వివిధ గ్రామాల సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ 2019లో నియమితులైన తమ ప్రొబేషన్‌ను వెంటనే డిక్లేర్ చేసి స్కేల్ ఇవ్వాలన్నారు. సుమారు 1.25లక్షల మంది ఉద్యోగులు ఈ ప్రక్రియ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు 14రకాల అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి వస్తోందని, వీటి వల్ల పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల ఒకటోతారీఖున జీతాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఉద్యోగుల ఆందోళనకు 15రోజుల గడువు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ గడువులోగా ప్రభుత్వం తమడిమాండ్లను సానుకూలంగా స్పందించకపోతే సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు.

# పట్టుదలతో కబడ్డీ ఆడి జట్టులో స్థానం సంపాదించాలి: ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..

- కోసిగిలో అండర్-20 జిల్లా కబడ్డీ క్రీడాకారుల ఎంపిక..
- అట్టహాసంగా కబడ్డీని ప్రారంభించిన టీడీపి ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..



**కోసిగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకుల్లో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గానూ ఎంపిక చేస్తున్న కబడ్డీ క్రీడల్లో పట్టుదలతో కబడ్డీ ఆడి రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు..జిల్లా కబడ్డీ అసోసియేషన్ నేతృత్వంలో అండర్-20 జిల్లా కబడ్డీ క్రీడాకారుల ఎంపికను కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు చావడి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వలకలదిన్నె వెంకటేశ్, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డితో ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా పీడీ ఖలీల్ అహ్మద్ సారధ్యంలో నిర్వహించిన ఈ కబడ్డీ క్రీడల ఎంపికలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు..ముందుగా కబడ్డీకి సంబందించి రిబ్బన్‌ను కట్ చేసి క్రీడలను ప్రారంభించారు.. అలాగే ఈ కబడ్డీ క్రీడకు సంబందించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు..అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగిఉన్న ప్రతిభను తీసుకొచ్చి తమ ప్రతిభతో రాణించాలని ఆకాంక్షించారు..క్రీడల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలను కూడా పొందవచ్చాన్నారు. ఈలాంటి క్రీడాకారులకు ఉజ్వల బవిష్యత్తు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు..జిల్లాస్థాయిలో జరిగాల్సిన ఈ కబడ్డీ క్రీడాకారుల ఎంపికనుర కోసిగిలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు..ఈ ప్రాంతంలో ఈ క్రీడలు జరిగేందుకు కృషి చేసిన కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు చావడి వెంకటేష్, వలకలదిన్నె వెంకటేశ్‌లకు ప్రత్యేక అభినందనలన్నారు.. రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల జట్టులో స్థానం సంపాదించి మంచిపేరును తీసుకురావాలని సూచించారు..ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి, ముత్తారెడ్డి, ఎస్ఐ హనుమంత్‌రెడ్డిలు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత నల్లగౌను రాకేష్‌రెడ్డి



గోతులదొడ్డి సురేష్ నాయుడు,సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి, మాజీ జెడ్‌పిటీసీలు తోవి రామకృష్ణ, మాలపల్లి లక్ష్మయ్య, వక్రాని వెంకటేష్, జ్ఞానేష్, ఖలందర్, షోరూమ్ వీరేష్, సాతనూరు కోసిగయ్య, సోట్టయ్య, తాయన్న, తదితరులు పాల్గొన్నారు..

**కోసిగిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి:**

కోసిగి మండలంలో వివిద క్రీడలకు సంబందించిన క్రీడాకారులు అధికంగా ఉన్నారని, ముఖ్యంగా కోసిగి ప్రాంతం అంటేనే కబడ్డీకి పెట్టింది పేరు అని అందుకే ఈ ప్రాంతంలో ఇండోర్ స్టేడియంను నిర్మించాలని మార్కెట్‌యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి కోరారు.. ఇందుకు ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, క్రీడల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కోసిగిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని రాఘవేంద్రరెడ్డి హామి ఇచ్చారు

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడిస్తాం

: ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

: ఎటువంటి శరత్తులు లేకుండా వాహన మిత్ర పథకం 15 వేల రూపాయలు అమలు చేయాలి

**కర్నూలు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీ ఆటో అండ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది ఈ ధర్నాకు ఆటో యూనియన్ నగర అధ్యక్షులు రాము అధ్యక్ష వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునియప్ప ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని. ఈఎస్ఐ పిఎఫ్ తో కూడుకున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు ఆదుకుంటామని చెప్పి అదే విధంగా అధిక చలానాలతో భారమైనటువంటి జీవో నెంబర్



21.31. రద్దు చేయాలని స్త్రీ శక్తి పథకం కింద నష్టపోతున్న ఆటో కార్మికులకు నెలకు 5000 రూపాయలు ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని అదేవిధంగా ప్రతి కార్మికులకు ఇటువంటి శరత్తులు లేకుండా ప్రతి ఆటో కార్మికులకు ఇవ్వ వలసిన వాహన మిత్ర డబ్బులు 15000 రూపాయలు ఇచ్చి పతి ఆటో కార్మికుని ఆదు కునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపా లని ప్రైవేటు సంస్థలకు అప్పగించి నటువంటి వాహన ఫిట్నెస్ అదేవిధంగా లైసెన్సును పరీక్షలను పాత పద్ధతి విధానమే పాటించాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ను. జిఎస్టి పరిధిలోకి తీసుకొని రావాలని లేని పక్షంలో ఈ డిమాం డ్లను ఇప్పుడు జరగబోయే అసెంబ్లీ సమా వేశాల్లో చర్చించి ఇప్పటికైనా ఆటో కార్మికుల సమస్యలను పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మిక కలుపుకొని అసెంబ్లీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి న గర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ చంద్రశేఖర్ డిప్యూటీ కార్యదర్శి రామాంజ నేయులు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి ఆటో వర్కర్ యూనియన్ నాయకులు ఈశ్వర్ రెడ్డి. నాగరాజ్ జయరాం రెడ్డి అబ్బాస్ శ్రీను నాయక్ రఘు శీను కొండల్ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో 2500 టన్నుల ఉల్లి బహిరంగ వేలం జరుగును

: సెప్టెంబర్ 16 వ తేదీ మార్కెట్ యార్డ్‌కు సెలవు ప్రకటించాం

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

కర్నూలు మార్కెట్ యార్డు లో ఈ నెల 16 తేదీన మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో 2500 టన్నుల ఉల్లి బహిరంగ వేలం జరుగుతుందని రిటైలర్స్, హోల్సేలర్స్, హోటల్స్ యాజ మాన్యాలు తదితరులు నేరుగా పాల్గొనాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్యతెలిపారు. సెప్టెంబర్ 16 వ తేదీ మంగళవారం మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించామని, క్రయ విక్రయాలు జరగవనీ రైతులు ఈ విషయాన్ని గమనించాలని మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్. జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

# వాల్మీకి విగ్రహం తొలగించడం.. మళ్ళీ ప్రతిష్టించడం



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

ఈ రోజు న ముందుగా డి.ఎస్.పి వెంకటరామయ్య ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని మేయర్ బి వై రామయ్య తొల గించడం జరిగింది. ఎలాంటి సమాచారం ఎవరికీ తెలుపకుండా తొలగించడం జరిగింది. దీనిని తీవ్రంగా ఖండిస్తూ వాల్మీకి యువ కులమందరం కలిసి మేయర్ ని నిలదీసి ఈ విధంగా చెయ్యడం జాతిని అగౌరవపరచడమే అని వారితో వాగ్వివాదం జరిగిన తరువాత అందరమ్ కలిసి యదాస్థానం లో విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. కుంపటి. కృష్ణయ్య మరియు కొంతలపాడు రామాంజనేయులు, బుర్ర. వెంకటేశ్వర్లు, గూడూరు. మాజీ చైర్మన్, గొందిపర్ల రాంబాబు టీమ్, నంది మధు, కొత్తపేట మణి, శ్రీ రాములు, మాధవ కృష్ణ,ప్రకాష్, విక్రమ్ అందరికి హృదయపూర్వక ధన్యవాదములు.. వివిధ గ్రామాల నుండి వచ్చిన వాల్మీకులు అభినందనలు

# ఉల్లిరైతు కుటుంబానికి.. వైకాపా అండగా ఉంటుంది

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి
- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి..



**వెల్దుర్తి, సెప్టెంబర్15, ప్రభాతవార్త :**

వెల్దుర్తి మండలంలోని కొసనాపల్లి గ్రామంలో ఉల్లిపంటకు గిట్టుబాటు ధర లేక పంటసాగుకై చేసిన అప్పులు పెరిగి ఒత్తిడికి గురై రైతు కురువ రామచంద్రుడు(35)ఈనెల11న ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఈనెల14న చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెందిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి సోమవారం చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆమెతో పాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,రైతు విభాగం రాష్ట్ర నాయకులు వంగాల భరత్‌కుమార్‌రెడ్డి సైతం బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.లేనిపక్షంలో రైతుల పక్షాన నిలిచి వైఎస్సార్‌సీపి పోరాటం చేస్తుందన్నారు.

# మాజీవాలంటీరుకు నివాళులర్పించిన ఎంఎల్‌ఏ బుసినే విరుపాక్షి



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త :**

ఆలూరు మండలం అరికేర గ్రామంలో పాముకాటుతో మాజీ వాలంటీర్ బోయరవి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఆలూరు ఎంఎల్‌ఏ బుసినే విరుపాక్షి సోమవారం గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్, జెడ్‌పిటిసి, ఎంపిపి, రాష్ట్రకార్యవర్గసభ్యులు, జిల్లా కార్యవర్గసభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, ఎంపిటిసిలు, కో కన్వీనర్,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# టిడిపి సీనియర్ నేత.. పలుచాని రాజశఖరెడ్డి మృతి





: కన్నీరుమున్నీరైన కుటుంబసభ్యులు బంధువులు

: మాజీ ఎంఎల్‌ఏ భైరెడ్డి రాజశేఖరరెడ్డి సంతాపం

**పగిడ్యాల, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ భైరెడ్డి రాజశేఖరెడ్డి ముఖ్య సహచరుడు పగిడ్యాల మండలం ప్రాతకోటకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు పలుచాని రాజశేఖరెడ్డి (72) ఆదివారం రాత్రి అకస్మికంగా మృతి చెందారు. అనారోగ్యంతో పలుచాని రాజశేఖరెడ్డి ఉన్నాడని తెలియడంతో నంద్యాల ఎంపి టిడిపి పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ భైరెడ్డి శబరి ఈనెల 1వతేదీన పలుచాని రాజశేఖరెడ్డి స్వగృహానికి వెళ్లి ఆరోగ్యవిషయాలను అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోమని సూచించి వెళ్లారు. ఆదివారం రాత్రి కర్నూలులో కుమా రుడు పలుచాని నాగేశ్వరరెడ్డి స్వగృహంలో రాజశేఖరెడ్డి మృతి చెందడంతో భౌతికకాయాన్ని ప్రాతకోటకు తరలించారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో కుటుంబసభ్యులు, కన్నీరు మున్నీరయ్యారు. పలుచాని మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి. ఆయనకు భార్య విజయలక్ష్మి, కుమారుడు నాగేశ్వరరెడ్డి, కోడలు శ్రీలక్ష్మి, కూతుళ్లు స్వర్ణలత, శ్రీలక్ష్మి అల్లుళ్లు మాజీ ఎంపిటిసి రవీంద్రారెడ్డి, మనోహరెడ్డి ఉన్నారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ భైరెడ్డి రాజశేఖరరెడ్డి సోమవారం పలుచాని రాజశేఖరెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. పలుచాని రాజశేఖరెడ్డి కుటుంబసభ్యులను భైరెడ్డి ఓదార్చారు. పలుచాని మృతికి సంతాపంతో పాటు కుటుంబ సభ్యులకు భైరెడ్డి రాజశేఖరెడ్డి తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆదేవిధంగా నంద్యాల వైకాపా నాయకులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పగిడ్యాల మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, పలుచాని విజయమోహన్‌రెడ్డి, పిట్టం ప్రతాపరెడ్డి, సంకిరేణిపల్లె గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి చెన్నయ్య, డాక్టర్ నాగేశులు, మాజీ ఎంఎల్ఏ ఆర్థర్ భార్య పాపులమ్మ, ఉశేన్ , జెడ్పీ పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ మిద్దె బాబు, అంబటి శివశంకరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళ్ళు అర్పించారు. రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని తుదిసారి కన్నీటివీడ్కోలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలోనే.. రహదారులకు మరమ్మత్తులు.

: రహదారులు పరిశీలిస్తున్న గుడిసె కృష్ణమ్మ



**ఆదోని సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే రహదారులకు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదికృష్ణమ్మ అన్నారు.సోమవారం కొత్త ఓల్డ్ బ్రిడ్జి మీడిల్లో ఉన్న రహదారిపై వర్షపు నీరు నిలిచి ఉండడంతో ఆమె పరిశీలించారు.అక్కడ ఉన్న సంఘటనను చూసి సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి విషయం తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రహదారి మరమ్మత్తులకు శాంక్షన్ అయిందని వర్షం నిలిచిన తక్షణమే మరమ్మతులు పనులు పూర్తి చేస్తామని సమాధానం ఇచ్చినట్లు ఆమె మీడియాకు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో రహదారులు అధ్వాన్నంగా మారాయని, సంక్షేమము పేరుతో రాష్ట్రంలో మోయలేనన్ని అప్పులు మోపారని జగన్ తీరుపట్ల ఆగ్రహ వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో రెడ్లు దోచుకున్న వారికి దోచుకున్నంత సంపదలను పోగు చేసుకున్నారని విమర్శించారు. వైసిపి పార్టీ రెడ్ల పార్టీగా ప్రజల్లో నాటుకు పోయిందని,టీడీపీ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీగా అవతరించి ఉందన్నారు. ఏదేమైనప్పటికీ రాష్ట్రమంతటా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాంభి నాయుడు,మాజీ ఎంపీపీ మురళి,మల్లయ్య బంగారు బాబు స్థానిక నాయకులు విజయ్,పెద్ద చిట్టి,చిన్న చిట్టి మరియు దేవినగర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ కాంప్లెక్సు సందర్శన

- బానకచర్ల సాక్షిగా సీమ నీటిహక్కులపై దాడిని క్షేత్రస్థాయిలో తెలుసుకునే కార్యక్రమం

**నంద్యాల, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి**



శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉన్న రోజుల్లో రోజులకు నాలుగు టిఎంసిల కృష్ణాజలాలను తీసుకునే విధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల క్యూసెక్కులకు పెంచారని, ఈనీటిని రాయలసీమ ప్రాజెక్టులైన ఎస్ఆర్‌బిసి, తెలుగుగంగ, గాలేరునగరి, మద్రాసకు తాగునీరు అందించే కాలువలకు నీటిని మళ్లించే నిర్మాణమే బానకచర్ల క్రాస్‌రెగ్యులేటం "కాంప్లెక్సు అని, ఈ కాంప్లెక్సు నుంచి ప్రాజెక్టుల ద్వారా నీరందించడానికి గోరుకల్లు, అవుకు గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, మైలవరం, చిత్రావతతి, పైడిపాలెం, వెలుగోడు, బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లు సుమారు 120 టిఎంసిల సామర్థ్యనిర్మాణాలు జరిగాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథ రామిరెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉన్న రోజుల్లో 30నుంచి 40టిఎంసిలన తరలించలేని స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అతికొద్ది సంవత్సరాల్లో అధిక వర్షాలు పడి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద 100రోజులు కొనసాగడం వల్ల రిజర్వాయర్ల నిండ నీరు నింప గలిగిన ప్రభుత్వం, జలవనరులశాఖ నిర్లక్ష్యం వలన 3లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించలేని పరిస్థితి ఉందని దీనివలన రాయలసీమ సాగునీటి రంగం లక్ష్యాలను చేరుకోలేకపోయిందన్నారు. రాయలసీమ హక్కుగా ఉన్న నీటిని 30రోజుల్లో తరలించడానికి సాగునీటి వ్యవస్థలో ఉన్న ఇబ్బం దులను తొలగించాల్సిన పాలకులు రెగ్యులేటర్లనీటి సామర్థ్య ప్రవాహాన్నేమార్చి కృష్ణాజలాలను నెల్లూరు వైపు తరలించే కార్యక్రమం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ సందర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ సందర్శన ద్వారా పాలకులపై ఒత్తిడి పెంచడానికి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బొజ్జా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వైయస్.రెడ్డి, ఏర్వరామ చంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, మహేశ్వరరెడ్డి,నిట్టూరుసుధాకరరావు,భాస్కర్‌రెడ్డి, మహమ్మద్ ఫర్వేజ్, కొమ్మాశ్రీహరి, పట్నంరాముడు, న్యాయవాది అసదుల్లా, రాఘవేంద్రగౌడ్, జానోజాగో మహబుబ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ ..!

: ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, పరిశీలించిన న్యాయమూర్తి

**కర్నూలు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గారు ఈ రోజు అనగా 15092025 సోమవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం మరియు, మహిళాప్రాంగనాన్ని (శక్తి సదన్) ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు అనంతరం అక్కడ వున్న వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. ప్రాంగణంలో సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు. అక్కడ ఉన్నవారు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సదస్సులో పాల్గొన్న వారికి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అందరూ అర్హులని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ నందు ప్రభుత్వం ద్వారా అందజేసే బాధితుల పరిహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ మరియు మహిళా ప్రాంగణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విధులకు వైద్యాధికారిణి..డుమ్మా..!

- వైద్యసేవలు అందక అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న మహిళలు
- విచారణ జరిపి మోమో ఇస్తామన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ



**రుద్రవరం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద మహిళలకు సత్వరమే వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక మహిళా వైద్యాధికారిణిని నియమించింది. అయితే కొందరు మహిళా వైద్యాధికారిణిలు వారు పనిచేసే ఆసుపత్రిలో నిరుపేదమహిళలకు సరైన వైద్యం చేయకుండ వారంలో కేవలం రెండుసార్లు మాత్రమే హాజరవుతూ విధులకు డుమ్మా కొడుతున్నారు.ఈ కోవలోనే రుద్రవరం మండలంలోన నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులునిర్వహిస్తున్న ఒక మహిళా వైద్యాధికారిణి ఎప్పుడు చూసినా విధులకు హాజరుకాకుండ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గ్రామీణ నిరుపేద మహిళలకు వైద్యసేవలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము వ్యవసాయకూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తినపుడు పట్టణాలకు వెళ్లివైద్యం చేయించు కోవడానికి స్థోమత లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే అక్కడ మహిళా వైద్యాధికారిణి అందుబాటులో లేకపోవడంతో వైద్యం చేయించుకోలేక పోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యాధికారులు ఇలా విధులకు హాజరు కాకుండ ప్రజాధనాన్ని వేలాదిరూపాయలుగా జీతం తీసుకుంటూ విధులకు హాజరుకాని మహిళా వైద్యాధికారిణిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. వైద్యాధి కారిణితో పాటు ల్యాబ్‌టెక్నీషియన్ రాకపోవడంతో అసలే వర్షాకాలం, దోమల బెడద అధికంగా ఉండటంతో ఏ జబ్బులు వచ్చాయి, ఎలా రోగాలను నయం చేసుకోవాలతో తెలియక అయోమయ స్థితినెలకొందని ప్రజలు వాపోతున్నారు.ఈ అంశంపై ప్రభాతవార్త డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణను వివరణ కోరగా వర్షాకాలం కావడంతో వైద్యులు తప్ప నిసరిగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. సోమవారం విధులకు ఎందుకు హాజరుకాలేదో ఆరా తీస్తామన్నారు. విచారణ జరిపి మెమోలు జారీచేస్తామని డిఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు.



# అంగీకార్ 2025 పథకం పోస్టర్ల ఆవిష్కరణ

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్15 ప్రభాతవార్త.**



కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్ అంగీకార్ 2025" పోస్టర్లను సోమవారం నగరపాలక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కింద కేంద్ర ప్రభుత్వం అంగీకార్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా శిలీత్రిగ్రీ 2.0 లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా గృహ నిర్మాణ సదుపాయాలు కల్పించడమే కాకుండా, సమాజంలోని బలహీన వర్గాలకు కూడా గృహ కలలను నెరవేర్చే దిశగా శిలీత్రిగ్రీ 2.0 పథకంపై విస్తృత ప్రచారం చేయడం, బలహీన వర్గాలు, ప్రత్యేక దృష్టి గల వర్గాలకు పథకం యొక్క లబ్ధిద చేరవేయడం, 2.0 దరఖాస్తుల ఫాస్ట్ ట్రాక్ ధృవీకరణ చేయడం, లబ్ధిదారులకు త్వరిత గతిన బ్యాంకుల ద్వారా గృహ రుణాలను కల్పించడం, వడ్డీ సబ్సిడీ పథకంకింద గృహ రుణ సబ్సిడీలు అందించడం, పీఎం సూర్యఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన లబ్ధి పీఎంఏవై యూ లబ్ధిదారులకు చేరవేయడం, పూర్తి కాని ఇళ్లను వేగంగా పూర్తి చేయించడం, గృహప్రవేశం కార్యక్రమాల ద్వారా కొత్తగా పూర్తి అయిన గృహాలను ప్రజలకు అందించడం, లబ్ధిదారుల అనుభవాలను పంచుకోవడం, వారితో పరస్పర సంభాషణ జరిపించడం మరియు సమాజంలో, స్కూల్స్ నందు అవగాహన కల్పించేందుకు సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం పైన తెలిపిన కార్యక్రమాలుతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశములతో కర్నూలు నగరపాలక సంస్థ ముందడుగు వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిసిటిసి ఎస్‌డిఎస్ డాక్టర్ పెంచాలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలు



## తప్పని సరి

**నందికొట్కూరు, సెప్టెంబరు 15,ప్రభాతవార్త:**

నేటి నుండి నెల రోజుల పాటు ఏడవ విడత ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఏరియా వెటర్నటీ హాస్పటల్ నందికొట్కూరు పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అవగాహన గోడ పత్రికను విడుదల చేసి ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్.పావనిరెడ్డి గాలికుంటు టీకాల ప్రాముఖ్యత టీకా వేయించక పోతే వచ్చే నష్టాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, విఎఎస్, వి.డి. బ్రాహ్మణకొట్కూరు విఎల్‌ఓ అస్వర్థయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.